## క్లుప్తంగా

### వైఎస్సార్ బీమా అందజేత

తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడుకు చెందిన దోగిపర్తి ఉమామహేశ్వరరావు బుధవారం గుంటూరులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో మృతి చెందారు. నామినీ అయిన భార్య వెంకటలక్ష్మికి మట్టి ఖర్చుల నిమిత్తం స్థానిక వైఎస్సార్ సీపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు రామసుబ్బారెడ్డి చేతుల మీదుగా రూ.10 వేల బీమా నగదు అందజేశారు. సర్పంచ్ పి.వరాలు, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, ఎంపీటీసీ అంకమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### వైఎస్సార్ సీపీ నాయకుడి మృతి

దొనకొండ: మండలంలోని పెదన్నపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు, సర్పంచ్ మిండాల మంగమ్మ భర్త మిండాల నాగయ్య (48) బుధవారం అకస్మాత్తుగా మృతి చెందారు. ఆయన కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన గ్రామానికి అనేక సేవలు అందించారు. నాగయ్య మృతి తీరనిలోటని నాయకులు విచారం వ్యక్తం చేశారు.

### మహిళా సమైక్య అధ్యక్షురాలి మృతి


నివాళులర్పిస్తున్న పీడీ రవికుమార్

దొనకొండ: యర్రబాలెం గ్రామానికి చెందిన మహిళా మండలి సమైక్య అధ్యక్షురాలు గుడిమెట్ల గాలెమ్మ (46) గుండెపోటుతో బుధవారం మృతి చెందింది. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి హాజరైంది. 10 నిమిషాల్లో సమావేశం జరుగుతుండగా కుర్చీలో కూర్చుని హఠాత్తుగా కుప్పకూలింది. ఏపీఎం జి.వెంకటేశ్వర్లు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా మృతి చెందినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఆమెకు భర్త, కుమారుడు ఉన్నారు. గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. గాలెమ్మ మృతదేహానికి వైకేపీ పీడీ రవికుమార్ నివాళులర్పించారు.

### ట్రై సైకిల్ వితరణ


ట్రైసైకిల్ అందజేస్తున్న జెడ్పీటీసీ, నాయకులు

కురిచేడు: మండలంలోని కాటంవారిపల్లె గ్రామానికి చెందిన చామర్తి విజయలక్ష్మి అనే వికలాంగ మహిళకు బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా ట్రై సైకిల్ బుధవారం అందజేశారు. జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు మండలానికి పర్యటనకు వచ్చిన సందర్భంగా ట్రైసైకిల్ కావాలని వారిని విజయలక్ష్మి కోరింది. ట్రైసైకిల్‌ను జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, ఎంపీటీసీ బుల్లం వెంకటనర్సయ్య చేతులమీదుగా అందజేశారు.

### ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి


ఉల్లగల్లులో ఐస్‌క్రీం యూనిట్‌ను పరిశీలిస్తున్న ఏసీ వసుంధరాదేవి

ముండ్లమూరు: నిరుపేదల అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రాయితీలను లబిదారులు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ కేపీ దర్శి క్లస్టర్ ఏరియా కో ఆర్డినేటర్ వసుంధరాదేవి కోరారు. మండలంలోని పెద ఉల్లగల్లులో ఐస్‌క్రీం తయారు యూనిట్‌ను ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఎస్సీ లబ్ధిదారు దార్ల యాదమ్మకి ఉన్నతి పథకం ద్వారా రూ.3 లక్షలు, బ్యాంకు ద్వారా రూ.10 లక్షలు రుణం మంజూరు చేయగా నూతనంగా ఐస్‌క్రీం తయారు యూనిట్‌ను ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. బ్యాంకు రుణం మంజూరుకు సంబంధించి రూ.3.50 లక్షల రాయితీ నేరుగా లబ్ధిదారుని ఖాతాలో జమ చేసినట్లు తులిపారు. వ్యాపారంపై ఆశక్తి ఉన్న మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే మండలంలో 43 మంది వివిధ రకాల వ్యాపారాల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఏపీఎం హనుమంతరావు, సీసీ గురవయ్య పాల్గొన్నారు.

### సబ్సిడీపై ఎరువులు

తర్లుపాడు: మండలంలోని తుమ్మలచెరువు రైతు భరోసా కేంద్రంలో రైతులకు అవసరమైన డీఏపీ, యూరియా సబ్సిడీ ధరలతో అందిస్తున్నట్లు ఏఓ వెంకటేశ్వర్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అవసరమైన రైతులు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్‌తో ఆర్‌బీకేలో సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

### హాస్టల్ విద్యార్థులకు ట్యాంకు అందజేత

మార్కాపురం టౌన్: పట్టణంలోని తర్లుపాడురోడ్డులో గల బీసీ హాస్టల్‌కు బీజేపీ ఇన్‌చార్జి పీవీ కృష్ణారావు బుధవారం 750 లీటర్ల సామర్థ్యం కలిగిన సింటెక్స్ ట్యాంకును బహూకరించారు. విద్యార్థుల తాగునీటికి ఇబ్బంది లేకుండా ట్యాంకు అందించానని దాత తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుధాకర్, లక్ష్మీదేవి, మహబూబ్‌బాషా, రామకృష్ణ, శేషసాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే కార్పొరేట్ వైద్యం


బేస్తవారిపేట: వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది


దర్శి: వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్


మందులు పంపిణీ చేస్తున్న డీఎంహెచ్ఓ రాజ్యలక్ష్మి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, పక్కన చైర్మన్ కృష్ణ, ఇస్మాయిల్

మార్కాపురం: ప్రజలందరూ ఆరోగ్యంగా ఆనందంగా, సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పూలసుబ్బయ్య కాలనీలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర చరిత్రలో వైద్యులెవ్వరూ ఇంటివద్దకు వచ్చి కుటుంబ సభ్యుల ఆరోగ్య క్షేమాలు తెలుసుకుని వైద్యసేవలు అందించిన దాఖలాలు లేవని, దేశంలోనే మొదటిసారిగా కార్పొరేట్ డాక్టర్ల సేవలను ఇంటివద్దకు తెచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. వైద్య శిబిరంలో 16 కౌంటర్లు ఏర్పాటు చేసి 2500 మందికి వైద్య సేవలు అందించినట్లు మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ వివరించారు. జగనన్న కంటి వెలుగులో భాగంగా 15 మందికి కళ్లజోళ్లు ఎమ్మెల్యే అందజేశారు. సీడీపీఓ సుశీలాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషకాహారాల స్టాల్స్‌ను ఎమ్మెల్యే, ఇతర నాయకులు పరిశీలించారు. డీవైఎంహెచ్ఓ డాక్టర్ పద్మావతి, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్, సింధూర, సాయి ప్రణీత్, వైస్‌చైర్మన్2 అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు, కమిషనర్ గిరికుమార్, డీఈ సుభానీ, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రసూల్, వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: మండలంలోని దరిమడుగులో నిర్వహించిన వైద్యశిబిరంలో తిప్పాయపాలెం మెడికల్ ఆఫీసర్ హిమబిందు రోగులకు పరీక్షించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోహిత్ నాయక్, స్ఫూర్తి, చారి, విజయ్‌కుమార్, కిశోర్‌కుమార్, నారాయణరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జి.వెంకట రంగారెడ్డి, ఎంపీటీసీ పేతురు, సర్పంచ్ గౌతమి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తర్లుపాడు: మండలంలోని నాగేళ్లముడుపులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సర్పంచ్ బాలసుబ్బమ్మ, వైస్ ఎంపీపీ కందుల సుజాత, జిల్లా కౌన్సిల్ సభ్యులు రామసుబ్బారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి ప్రారంభించారు. డాక్టర్ సింధూజ ఆధ్వర్యంలో స్పెషలిస్టుల బృందం వైద్యసేవలు అందించింది. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, వైస్ సర్పంచ్ వెంకటేశ్వర్లు, నాయకులు బాల గురవారెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

పొదిలి రూరల్: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని డీఎంహెచ్ఓ ఎస్.రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం పొదిలి నగర పంచాయతీలోని 1వ సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. వైద్య సేవల తీరును పరిశీలించారు. వైద్య శిబిరంలో 405 ఓపీలు నమోదయ్యాయని, రోగులకు మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేశామని డాక్టర్లు తెలిపారు. కమిషనర్ జోసఫ్ డానియల్, డాక్టర్లు సుగుణకుమార్, పూజిత, నర్మద, బ్లెస్సీ, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,వా హెల్త్ సూపర్‌వైజర్ నారు శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బంది, ఏఎన్‌ంలు, ఆశా కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు. రోగులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో దాదాపు 500 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ సంస్థ సభ్యులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కల్లం వెంకట సుబ్బారెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, గుర్రపుశాల శ్రీనివాసులు, ఎస్కే నూర్జహాన్, బండి అశోక్, జాకీర్, పులగొర్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

దర్శి: జగనన్న సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని కొర్లమడుగులో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. మహేష్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పాలన కొనసాగుతోందని చెప్పారు. వైద్యులు శ్రీనివాసరావు మాట్లాడుతూ 380 ఓపీలు చూశామని, వారందరికీ అవసరమైన టెస్టులు చేసి 60 కేసులు మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కు రిఫర్ చేసినట్లు తెలిపారు. వైద్యులు యాతం సురేఖ, సి.వాణి, పి.శివారామ్, గ్రామ సర్పంచ్ బత్తుల సుబ్బులటిమ్మ సుబ్బారెడ్డి, ఈఓఆర్డీ శోభన్‌బాబు, డీటీ రవిశంకర్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ బత్తినేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దొనకొండ: మండలంలోని వద్దిపాడు పంచాయతీ పరిధి వద్దిపాడు, సంగాపురం గ్రామాల్లో బుధవారం ఆరోగ్య సురక్షా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, తహసీల్దార్ సువర్ణ, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్ పాల్గొని వైద్య పరీక్షలు పరిశీలించారు. వైద్యాధికారులు ఎం.సునీత, పి.సునీత పర్యవేక్షణలో వైద్య సిబ్బంది 250 మందికి పరీక్షలు చేయించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వద్దిపాడు, సంగాపురం సర్పంచ్‌లు నూనె సరోజా, బి.వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీడీవో సాయికుమార్ అన్నారు. బుధవారం మండలంలోని కోమరోలులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మండల పార్టీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి, సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ దాసు, ఎంపీడీవో మరియదాసు, ఈవోఆర్డీ శరత్‌బాబు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్య భద్రత లభిస్తుందని ఎంపీపీ కడప లక్ష్మి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొమ్మునూరులో వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటా సర్వే చేశారు. ప్రజల ఆరోగ్యం తమ బాధ్యతగా భావించిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని గుర్తు చేశారు. 20వ తేదీ వరకు మండలంలోని గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వైఎస్సార్ కంటి పథకం కింద 18 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఎంపీడీఓ హేమలత, కె.ఎస్.పల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి నాయబ్ రసూల్, డాక్టర్లు సుమయా, ఖాదరయ్య, వైస్ ఎంపీపీ నోబెల్, సీడీపీఓ జ్యోతి, సర్పంచి ఎంఈఓ వెంకటేశ్వరరావు, ఈఓఆర్డీ చెన్నారావు పాల్గొన్నారు.

ముండ్లమూరు: పేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మెరుగైన వైద్యసేవలు అందించనున్నట్లు జేసీఎస్ మండల కన్వీనర్ మేడికొండ జయంతి అన్నారు. మండలంలోని కెల్లంపల్లిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. అనంతరం 425 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మేర మందులు అందజేశారు. రిమ్స్ స్పెషలిస్టు వైద్యులు శ్రీదేవి, వెన్నెల, సర్పంచ్ గురవయ్య, ఎంపీడీఓ హనుమంతరావు, హెచ్ఏ సుబ్బారావు పాల్గొన్నారు.


పుల్లలచెరువు: కొమరోలులో రోగులకు కేస్‌షీట్ అందజేస్తున్న అధికారులు


నాగేళ్లముడుపులో ఐసీడీఎస్ స్టాల్‌ను పరిశీలిస్తున్న నాయకులు

కంభం: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు వైద్యం అందుతుందని కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య అన్నారు. కంభం-3 సచివాలయం పరిధిలో బుధవారం జగనన్న సురక్ష వైద్యశిబిరాన్ని స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. స్పెషలిస్టు వైద్యులు డాక్టర్ విజయచంద్ర, డాక్టర్ రమేష్‌కుమార్, డాక్టర్ పద్మావతిబాయి, డాక్టర్ పర్వీన్, క్యాంప్ డాక్టర్ షేక్ అక్తర్ రసూల్ పాల్గొని వైద్యశిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. ఎంపీడీఓ ప్రసాద్‌బాబు, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, ఎంపీటీసీలు ఆనంద్, రఫీ, నాగరాజు, సయ్యద్ సలీం, కార్యదర్శులు బ్రహ్మయ్య, వెంకటేశ్వరరెడ్డి, ఖాదర్‌వలి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా పాల్గొన్నారు.

బేస్తవారిపేట: మండలంలోని చెట్టిచర్ల సచివాలయంలో జగనన్న సురక్ష మెడికల్ క్యాంపు బుధవారం నిర్వహించారు. స్పెషలిస్ట్ డాక్టర్లు వైష్ణవి, ఇమ్రాన్, మహబూబ్ వలి, వికాష్, రమాదేవిల ఆధ్వర్యంలో 312 మందికి వైద్య పరీక్షలు చేశారు. తహసీల్దార్ డీవీబీ వరకుమార్, ఎంపీడీఓ పార్వతి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, సర్పంచ్ పీవీ కృష్ణారెడ్డి, నాయకులు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని శివరామపురంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో 415 మందికి వైద్య పరీక్షలు చేశారు. 96 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 18 మంది కళ్లజోళ్లు పంపిణీ చేశారు. స్పెషలిస్టు డాక్టర్లు ప్రణవి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

త్రిపురాంతకం: జగనన్న ఆరోగ్య సురక్షకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని జెడ్పీటీసీ మాకం జాన్ పాల్ పేర్కొన్నారు. మండలంలోని కేశినేనిపల్లిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. తహసీల్దార్ వి. కిరణ్, ఎంపీడీఓ సాంబశివ రావు, వైద్యాధికారి లక్ష్మీదేవి, సర్పంచ్ నారాయణ, ఎంపీటీసీ శార, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.


దొనకొండ: మాట్లాడుతున్న తహసీల్దార్ సువర్ణ


కంభంలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


ముండ్లమూరు: కెల్లంపల్లిలో..


త్రిపురాంతకం: కేశినేనిపల్లిలో..

## ప్రజలకు చేసిన మేలు చెప్పండి

- వైఎస్సార్ సీపీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లాలి
- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి దిశానిర్దేశం


పార్టీ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

తర్లుపాడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి చేసిన సహాయాన్ని మరోమారు గుర్తుచేయాలని వైఎస్సార్ సీపీ శ్రేణులకు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి దిశానిర్దేశం చేశారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో తర్లుపాడు మండల వైఎస్సార్ సీపీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ.. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను నూరు శాతం అమలు చేసినట్లు తెలిపారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లినట్లు చెప్పారు. సురక్ష ద్వారా ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు ఉచితంగానే అందించామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటింటికీ మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. గడప గడపలో ప్రతి కుటుంబాన్ని సందర్శించినప్పుడు వైఎస్ జగన్ పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. 25 సంక్షేమ పథకాల ద్వారా ఒక్కో సచివాలయం పరిధిలో ప్రజలకు చేకూరిన లబ్ధిని ఫ్లెక్సీ రూపంలో ప్రదర్శించాలని చెప్పారు. పార్టీ జెండాను ఆవిష్కరించి గృహసారథులు, గ్రామకమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకం కావాలన్నారు. మరో మారు సీఎంగా జగనన్నను ఎందుకు ఎంచుకోవాలో వారికి వివరించాలన్నారు. ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలు వైద్య సహాయం పొందేందుకు పార్టీ శ్రేణులు ముందుండి అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, పార్టీ అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డితోపాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గృహసారథులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల్లో మెరుగైన సేవలు

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



నియామక పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

మార్కాపురం: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సూచించారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో మార్కాపురం పట్టణ ఐసీడీఎస్ పరిధిలో ఎంపికైన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు ఎమ్మెల్యే నియామకపత్రాలు అందించారు. వీరికి ఈ ఏడాది ఆగస్టు 31న ఇంటర్వ్యూలు నిర్వహించారు. మార్కాపురం పరిధిలోని మన్నెంవారిపల్లి, ఇడుపూరు 2, మిట్టమీదిపల్లి 1, క్రిస్టియన్‌పాలెం 1, చెన్నారెడ్డిపల్లి 3 కేంద్రాల కార్యకర్తలకు నియామక పత్రాలు అందజేశారు. చిన్నారులందరినీ కేంద్రాల్లో చేర్పించి వారికి ఆటాపాటలతో కూడిన విద్య అందించాలని, ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఎం.బుజ్జి, రవికుమారి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

### పౌష్టికాహారంతోనే ఆరోగ్యం


గర్భిణులతో అధికారులు, ప్రజాప్రతినిధులు

యర్రగొండపాలెం: అనునిత్యం పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఎదగవచ్చని సీడీపీవో పద్మావతి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశం భవనంలో గర్భిణులు, బాలింతలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉండాలన్న ఉద్దేశంతో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందిస్తోందని, వాటితో తయారు చేసిన ఆహార పదార్థాలను సద్వినియోగం చేసుకుంటే తమతో పాటు కడుపులో పెరిగే చిన్నారులు సైతం ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు. గర్భిణులకు సీమంతం, చిన్నారులకు గోరుముద్ద కార్యక్రమం చేపట్టారు. జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, మండల పార్టీ అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సచివాలయాల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, డీఎల్‌డీవో బీవీఎన్ సాయికుమార్, ఎంపీడీవో వైవీ నాగేశ్వరప్రసాద్ పాల్గొన్నారు.

### నాణ్యమైన విద్యుత్ సరఫరా


ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అర్థవీడు (కంభం): పాపినేనిపల్లి సబ్‌స్టేషన్‌లో 8 ఎంపీ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా విద్యుత్ సరఫరా ప్రారంభించడంతో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని ఎంపీపీ మేడూరి వెంకట్రావు అన్నారు. గతంలో 5 ఎంపీ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో లోఓల్టేజీ సమస్య తలెత్తుండంతో జిల్లా పరిషత్ సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారని ఆయన తెలిపారు. బుధవారం నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.నాగేశ్వరరావు పరిశీలించారు. ఏఈ నారాయణ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ, వైస్ ఎంపీపీ సుబ్బారెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### నూతన పింఛన్లు అందజేత


పింఛన్లు అందిస్తున్న కౌన్సిలర్ భాగ్యలక్ష్మి

మార్కాపురం: మార్కాపురం 8వ వార్డులో నూతనంగా మంజూరైన పింఛన్లను వార్డు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు దొడ్డా భాగ్యలక్ష్మి లబ్ధిదారులకు అందించారు. వార్డులో అర్హులైన వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పింఛన్లు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు.

### ఉపాధి హామీ పనులపై సమీక్ష

మార్కాపురం రూరల్: ప్రజలకు ఉపయోగపడే పనులను ఉపాధి హామీ సిబ్బంది గుర్తించాలని ఎంపీడీఓ చందన సూచించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. జాబ్ కార్డులను వేగంగా అప్‌డేట్ చేయాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం అమలులో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ జీవరత్నం, సిబ్బంది పాల్గొన్నారు.

### నేడు గడప గడపకు మన ప్రభుత్వం

కొనకనమిట్ల: మండలంలోని నాగంపల్లి, ఎస్సీ, బీసీ కాలనీల్లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మోరా శంకర్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, అధికారులు పాల్గొంటారని తెలిపారు. నాగంపల్లి గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను గురువారం ఉదయం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు సర్పంచ్ తాతిరెడ్డి చినవెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ పెదవెంకటరెడ్డి తెలిపారు.

### జంగిల్ క్లియర్‌కు సహకరించిన మంత్రి, ఎంపీ


జేసీబీతో పిచ్చి చెట్లను తొలగింపజేస్తున్న ఏఎంసీ డైరెక్టర్

యర్రగొండపాలెం: స్థానిక వెలగ చెట్టు నుంచి నరసాయపాలేనికి వెళ్లే దారికి ఇరువైపులా పిచ్చి చెట్లు ఏపుగా పెరిగి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నాయని ఆ గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు బుధవారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి తమ సొంత నిధులతో జంగిల్ క్లియర్ పనులు ప్రారంభింపచేశారు.పనులను ఏఎంసీ డైరెక్టర్ కందుల సత్యనారాయణ దగ్గర ఉండి రోడ్డుకుఅడ్డంగాఉన్న పిచ్చి చెట్లను తొలగింపజేశారు.రోడ్డు క్లియర్ కావడంతో ఆగ్రామస్తులుసంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి,ఎంపీలకు కృతజ్ఞతలుతెలిపారు.

### బిందు సేద్యంపై ఆసక్తి చూపాలి

గిద్దలూరు రూరల్: బిందు సేద్యంపై రైతులు ఆసక్తి చూపాలని ఉద్యానవన శాఖాధికారి విష్ణుప్రియ అన్నారు. మైక్రో ఇరిగేష్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండలంలోని అంబవరంలో రైతులకు బిందు సేద్యంపై బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బిందు సేద్యంతో నీటి వాడకం తక్కువగా ఉంటుందన్నారు. ఎంఐడీసీ ఓబయ్య, ఎంఐఓ మోహనక్రిష్ణ యాదవ్ పాల్గొన్నారు.

### మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

పొదిలి రూరల్: మద్యం తాగి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నియమాలు పాటించకుండా ప్రమాదాలకు కారణమైనా కఠిన చర్యలు తీసుకుంటామని దర్శి ఎంవీఐ రవిబాబు, పొదిలి ఎస్సై వెంకటసైదులు హెచ్చరించారు. బుధవారం పొదిలి పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడితే వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. వాహనదారులు తగిన ధ్రువీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలని స్పష్టం చేశారు.

### ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

పెద్దారవీడు: మండలంలోని హనుమాన్ జంక్షన్ కుంట ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో రాజంపల్లిలో ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు బ్యాంక్ మేనేజర్ ఎస్కే కరీమా బుధవారం అవగాహన కల్పించారు. కళాకారులు సైబర్ క్రైమ్ నేరగాళ్లు చేస్తున్న మోసాల గురించి బుర్రకథ రూపంలో వివరించారు. ఆమె మాట్లాడుతూ బ్యాంక్‌లో మొబైల్, ఇంటర్‌నెట్ బ్యాంకింగ్, ఈ ఫిక్సింగ్ డిపాజిట్లు, డీజీ ఖాతా, వ్యవసాయ, హౌసింగ్ రుణాలు, సీనియర్ డిపాజిట్లు, డ్వాక్రా మహిళలకు ఇస్తున్న రుణాల వడ్డీ రేట్లపై అవగాహన కల్పించారు. బ్యాంక్‌లో రుణాలు తీసుకున్న ఖాతాదారులు సకాలంలో రుణాలు చెల్లిస్తే ప్రభుత్వం రాయితీ ఇస్తోందన్నారు. ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్ అనిల్‌కుమార్, క్యాషియర్ సాయి తేజస్విని, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



### జీఈఆర్ సర్వే సక్రమంగా చేయాలి

పుల్లలచెరువు: రాష్ట్ర విద్యాశాఖ నిర్దేశించిన జీఈఆర్ సర్వేను కచ్చితంగా సక్రమమైన పద్ధతిలో పూర్తి చేయాలని ఎంఈవో శామ్యూల్ జాన్ అన్నారు. జీఈఆర్ (స్థూల నమోదు నిష్పత్తి) పై మండలంలోని అన్ని సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్‌లతో బుధవారం ఎంఈవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఎంఈవో మాట్లాడుతూ గ్రామాల్లోని వలంటీర్లు సహకారంతో జీఈఆర్ సర్వేను పూర్తి చేయాలన్నారు. దీన్ని సీఆర్ యాప్‌లో జీఈఆర్ ఎడ్యుకేషన్ సర్వే అని నమోదు చేయాలన్నారు. ఎంఈవో-2 ఇందిర ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### నేటి నుంచి శనగ విత్తనాల పంపిణీ

గిద్దలూరు రూరల్: మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో గురువారం నుంచి రైతులకు శనగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయశాఖాధికారి విజయభాస్కర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనగ రైతులు రైతు భరోసా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

### పౌష్టికాహారంతో ఆరోగ్యం

కొనకనమిట్ల: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూపర్‌వైజర్లు ఈశ్వరమ్మ, సరిత సూచించారు. బుధవారం పాతపాడు అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ వారోత్సవాలను వారు పర్యవేక్షించారు. కేంద్రాల్లో చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందుతోందా లేదా అని ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి ఆరా తీశారు. ఆరోగ్య జాగ్రత్తలను డాక్టర్ నరేంద్రకుమార్ వివరించారు. అనంతరం పలువురికి పౌష్టికాహార కిట్లను సర్పంచ్‌లు దొంతిరెడ్డి జయమ్మ చినరామిరెడ్డి అందజేశారు.